ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 08.10.2023 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సిక్కింలో ఆకస్మిక వరదలు వచ్చిన చోట్ల పరిస్తితిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఆకస్మిక వరదల వల్ల మరణించిన వారి సంఖ్య 33 కి చేరింది.
2. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ ఈరోజు న్యూఢిల్లీలో సమావేశమైంది.
3. ఈ రోజు ప్రపంచ dyslexia దినోత్సవం సందర్భంగా అభ్యాస లోపం కలవారి సమస్యల గురించి అవగాహన కలిగించేందుకు అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి.
4. 19వ ఆసియా క్రీడల ముగింపు ఉత్సవం ప్రస్తుతం చైనా లోని Hangzhouలో జరుగుతోంది. మన దేశం అత్యధిక సంఖ్యలో 28 బంగారు పతకాలతో సహా 107 పతకాలు గెలుచుకుంది.

**EVE SIKKIM FLOOD:**

సిక్కింలో ఆకస్మిక వరదలు వచ్చిన చోట్ల పరిస్థితిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి Ajay Kumar Mishra ఈరోజు Mangan జిల్లాలో Nagaలో ఆకస్మిక వరదలు వచ్చిన ప్రాంతాన్ని సందర్శించారు. సుదూర ప్రాంతాల్లో చిక్కుకుపోయినవారిని ప్రాధాన్యతా

ప్రాతిపదికన రక్షించాలని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి Prem Singh Tamang కూడా dikchu లో Phidang bridge వద్ద ప్రాంతాలను సందర్శించి అక్కడ ప్రజలకు అన్ని విధాలా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. విపత్కర పరిస్థితిలో సరుకుల రవాణా కోసం స్థానికులు జిప్ లైన్ నిర్మించడానికి ప్రశంసిస్తూ ఆయన అందరూ కలిసి పనిచేసే ఈ పరిస్థితి నుంచి బయట పడాలని అన్నారు. ఇటీవల ఆకస్మిక వరదల కారణంగా రెండు వంతెనలు కొట్టుకుపోవడంతో ఆ ప్రాంతం మిగతా ప్రాంతాల మధ్య అనుసంధానం పూర్తిగా పోయింది. మరోపక్క తాత్కాలికంగా అనేక చోట్ల వెదురు వంతెనలు నిర్మించి వరదల్లో చిక్కుకుపోయిన పర్యాటకులు, స్థానికులను తరలిస్తున్నారు. ఇంతవరకు ఆకస్మిక వరదల్లో మృతుల సంఖ్య 33 కి పెరిగిందని, సిక్కిం రాష్ట్ర విపత్తు నిర్వహణ సాధికార సంస్థ తెలియజేసింది. మృతుల్లో 9మంది సైనిక సిబ్బంది ఉన్నారు. 125 మంది ఆచూకీ ఇంకా తెలియ రాలేదు ఇంతవరకు 2,563 మందిని కాపాడగా 28 సహాయ శిబిరాల్లో 6,847 మంది తలదాచుకున్నారు 1,320 తీవ్రంగా ధ్వంసం అయ్యాయి.

(NSD)

----------------

**EVE. LADAKH-RESULTS:**

Ladakh స్వయం పాలిత పర్వతా అభివృద్ధి మండలి ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు ప్రస్తుతం జరుగుతోంది. కార్గిల్ లోని లడాఖ్ మండలి ఎన్నికల ఓట్ల లెక్కింపు పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతోంది. ఆరవ విడత ఓట్ల లెక్కింపు ముగిసే సమయానికి కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాలుచ నేషనల్ కాన్ఫరెన్స్ 5 స్థానాలుచ

బిజెపి రెండుచ స్వతంత్ర అభ్యర్ది ఒక స్థానం గెలుచుకోగా, ఇంకా 11 స్థానాలకు ఫలితాలు ప్రకటించవలసి ఉంది.

(NSD)

----------------

**CONGRESS:**

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ ఈరోజు న్యూఢిల్లీలో సమావేశమైంది. ఎన్నికల్లోపోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను ఆ పార్టీ ఈ నెల 15వ తేదీలోగా విడుదల చేసే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ఎన్నికల్లో పోటీకి టికెట్లను ఆశిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం జరుగుతున్న వార్ రూం వద్ద ఆందోళనకు దిగారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారికే టికెట్లను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. టికెట్ల కేటాయింపుపై ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన కొందరు విద్యార్థులు ధర్నా నిర్వహించారు. మరోవైపు రాష్ట్ర బీజేపీ కూడా అభ్యర్థుల జాబితాకు తుదిరూపం ఇవ్వడంలో నిమగ్నమైంది. బీజేపీ తొలి జాబితా ఈ నెల 15, 16 తేదీల్లో వెలువడే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

(NSD)

----------------

**REV. FLIGHT CANCELLED:**

ఇజ్రాయిల్ రాజధాని టెల్ అవీవ్ కి వెళ్లే విమాన సేవలను టెల్ అవీవ్ నుంచి వచ్చే విమాన సేవలను ఎయిర్ ఇండియా ఈనెల 14వ తేదీ వరకు రద్దు చేసింది. ప్రయాణికులు, విమానయాన సిబ్బంది భద్రత కోసం శనివారం వరకు ఈ విమాన సేవలను నిలుపు చేస్తున్నట్లు ఏర్ ఇండియా సామాజిక మాధ్యమాల్లో

ప్రకటించింది. ఈ కాలంలో విమానంలో బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు అందరికీ అన్ని విధాల సహాయం అందిస్తామని కూడా ఎయిర్ లైన్స్ పేర్కొంది. నిన్నటి నుంచి హమ్మాస్ ఉగ్రవాదులు ఇజ్రాయిల్ పై దాడి చేస్తుండగా ఇరుపక్షాల మధ్య పోరాటం కొనసాగుతోంది. ఇంతవరకు అనేకమంది ఈ పోరాటంలో మరణించారు. (NSD)

----------------

**TN-CRACKER EXPLOSION:**

కర్ణాటక తమిళనాడు మధ్య సరిహద్దు ప్రాంతంలో హోసూరు సమీపంలో ఉన్న గ్రామంలో నిన్న జరిగిన టపాసులు పేలుడు సంఘటనలో మృతుల సంఖ్య 14కి చేరుకుంది. తమిళనాడు ఆరోగ్య మంత్రి ఎం సుబ్రహ్మణ్యం ఈరోజు బెంగళూరులో మృతదేహాలు ఉంచిన ప్రదేశాన్ని సందర్శించి మృతుల కుటుంబాలను కలుసుకున్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని భౌతిక కాయాలను వారి సొంత జిల్లాలకు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. టపాసుల ప్యాకింగ్ జరిపేందుకు ధర్మపురి, కృష్ణగిరి జిల్లాలకు చెందిన యువకులను హోసూర్ గ్రామంలో నియమించుకున్నారని, ఈ పేలుడు జరగడంతో మరణించారని ఆయన చెప్పారు. మృతుల కుటుంబాలకు మూడు లక్షల రూపాయల చొప్పున, తీవ్రంగా గాయపడ్డ వారికి లక్ష రూపాయల చొప్పున, స్వల్పంగా గాయపడ్డవారికి 50 వేల రూపాయలు చొప్పున ప్రధానమంత్రి ఎక్స్ గేషియా ప్రకటించారు. (NSD)

----------------

**World Dyslexia Awareness Day :**

ఈరోజు ప్రపంచ dyslexia అవగాహన దినోత్సవం ప్రతి ఏడాది అక్టోబర్ 8వ తేదీన అభ్యాస లోపం అయిన Dyslexia గురించి అవగాహన కలిగించేందుకు ఈరోజు జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది Dyslexiaతో బాధపడుతుంటారు. చదవడం, రాయడం, భాష సంపద చేతికి కంటికి మధ్య సమన్వయం అవసరమైన వివిధ రకాల పనులు చేయడంలో ఇబ్బంది ఎదుర్కొనే వారికి dyslexia ఉన్నట్టుగా నిర్ధారిస్తారు. ఉన్న వ్యక్తులకు విద్యను అందుబాటులోకి తీసుకురావడం వారికి మద్దతు అందించేందుకు సమర్థవంతమైన వ్యూహాల అమలు మొదలైన వాటిని ఈరోజు ప్రధానంగా చర్చిస్తారు. యూనిక్ లీ యు అనేది వృత్తంతో ఈ ఏడాది డిస్క్లెక్స్ దినోత్సవం జరుగుతోంది చదవడం రాయడంలో ఇబ్బందులు ఎదుర్కోవడం అనర్గళంగా ఒక భాషలో మాట్లాడడం లేదా రాయడంలో సమస్య ఉన్నవారు ఇబ్బందులు ఎదుర్కొంటారు. దీనికి చికిత్స ప్రతి వ్యక్తి ఇబ్బందులు, అభ్యాస సమస్యలను బట్టి నిర్ధారిస్తారు. బోధన పద్ధతులు మార్చడం విద్యా వాతావరణాన్ని మరింత సానుకూలంగా చేయడం ప్రతి వ్యక్తి అవసరాలకు అనుగుణంగా బోధన జరపడం మొదలైనవి పరిష్కారాల్లో ఉన్నాయి. సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ కింద దివ్యాంగుల సాధికార శాఖ dyslexia కల వ్యక్తులకు సమస్యల పరిష్కారానికి నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుంది.
(NSD)

----------------

**EVE. CBI -BENGAL MINISTER:**

పశ్చిమ బెంగాల్లో స్థానిక సంస్థల నియామకాల్లో అవకతవకలకు సంబంధించి సిబిఐ ఈరోజు 12 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించింది. సిబిఐ ఈ అవకతవకలపై

దర్యాప్తు జరుపుతూ సీనియర్ మంత్రి ఫర్హాద్ హకీం, తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మిత్ర ఇళ్లపై కూడా దాడులు నిర్వహించింది. పట్టణాభివృద్ధి మంత్రి అయిన హకీం కోల్కతా మేయర్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తారు. దక్షిణ కోల్కతాలోని ఆయన నివాసం పై సిపిఐ అధికారుల బృందం భారీ సంఖ్యలో కేంద్ర బలగాల సహాయంతో ఈ ఉదయం తనిఖీలు నిర్వహించింది. ఉత్తర 24 పరగణా జిల్లాలోని భవాని పురా ప్రాంతంలో ఎమ్మెల్యే మాజీ మంత్రి మదన్ మిత్ర ఇంటిపై కూడా దాడులు నిర్వహించారు. Kolkata, Kanchrapara, Barrackpore, Halisahar, Dumdum, North DumDum, Krishnanagar, Taki, Kamarhati, Chetla and Bhowanipore మొదలైన 12 ప్రదేశాల్లో ప్రభుత్వ ఉద్యోగుల ఇళ్ళపైన సీబీఐ అధికారులు దాడులు నిర్వహించారు. (NSD)

----------------

**CHANDRABABU**

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన పిటీషన్ లు రేపు సుప్రీంకోర్టు, హైకోర్టు, విజయవాడ ఏసీబీ కోర్టులో విచారణకు రానున్నాయి. ఆయా పిటీషన్లపై వాదనలు వినడంతో పాటు సంబంధిత న్యాయమూర్తులు తీర్పు కూడా వెలువరించే అవకాశం ఉండడంతో రేపు చంద్రబాబు నాయుడు పై కేసుల విషయంలో అత్యంత కీలకమైన రోజుగా భావిస్తున్నారు. మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు నాయుడు పెట్టుకున్న పిటీషన్లపై హైకోర్టు రేపు తీర్పు వెలువరించే అవకాశం ఉంది. మరోవైపు నైపుణ్యాభివృద్ధి కేసులో చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ప్రత్యేక సెలవు పిటీషన్ పై సుప్రీంకోర్టు రేపు విచారణ జరుపుతుంది. (అదే కేసులో చంద్రబాబు నాయుడు బెయిల్, కస్టడీ

పిటీషన్లపై విజయవాడ ఏసీబీ న్యాయస్థానం తీర్పు వెలువరించే అవకాశం ఉంది. ఈ పిటీషన్లపై వాదనలు ఇప్పటికే ముగిసాయి. (DESK)

----------------

**VEMULAWADA:**

దక్షిణ కాశీగా పేరుపొందిన వేములవాడ రాజరాజేశ్వరి దేవస్థానంలో వెబ్ సైట్ ను ఈరోజు ప్రారంభించింది. వేములవాడ టెంపుల్ డాట్ తెలంగాణ డాట్ గౌవ్ డాట్ ఇన్ అనే పోర్టల్ అడ్రస్ ఉపయోగించి భక్తులు దేవస్థానం సేవలను పొందవచ్చని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కృష్ణ ప్రసాద్ చెప్పారు. దేవాలయ సేవల వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచినట్లు ఆయన వివరించారు.

----------------

**ASIAN GAMES UPDATE - 1758 HRS:**

19వ ఆసియా క్రీడల ముగింపు ఉత్సవం ప్రస్తుతం చైనా లోని Hangzhouలో జరుగుతోంది. మన దేశం అత్యధిక సంఖ్యలో 28 బంగారు పతకాలతో సహా 100 పతకాలు గెలుచుకుంది. హాకీ క్రీడాకారుడు పి.ఆర్ శ్రీజేష్ భారత్ క్రీడాకారుల బృందానికి పతక ధారణ చేస్తూ నేతృత్వం వహిస్తున్నారు. చైనా ప్రధానమంత్రి లీ కియాంగ్ కూడా ముగింపు ఉత్సవానికి హాజరవుతారు. 200 మందికి పైగా కళాకారులు ముగింపు ఉత్సవంలో కన్నుల పండుగ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాన్ని లక్షల మంది తిలకించారు. ఏషియన్ గేమ్స్ లో 40 క్రీడల్లో 405 దేశాలకు చెందిన 12వేల మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. భారత క్రీడాకారులు 127 పథకాలు గెలుచుకున్నారు. వాటిలో 28 బంగారు 38 వెండి 41 కాస్య పథకాలు 2018లో జకార్తలో జరిగిన 18 వ ఆసియా క్రీడల్లో భారత్ కేవలం 70 పథకాలు మాత్రమే సాధించగలిగింది. ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలు, ఏషియన్

గేమ్స్ ఈ మూడు ప్రధాన అంతర్జాతీయ ఉత్సవాల్లో 11 పథకాల స్థాయిని దాటడం ఇదే మొదటిసారి. (NSD)

----------------

**EVE SIKKIM FLOOD**

In Sikkim, Minister of State for Home Affairs Ajay Kumar Mishra visited the flash flood affected areas in Naga under Mangan district today. He assured relief and aid to the affected people highlighting the need to prioritise relief and rescue of the people stranded in the cut off areas. He said that the Prime Minister Narendra Modi is constantly monitoring the situation.

Chief Minister Prem Singh Tamang also visited the affected areas near Phidang bridge, Dikchu and interacted with the public and assured them all the aid and support.

Commending the efforts of the locals for the construction of a zip line for transportation of commodities, he urged them to continue working together. It may be mentioned that Dzongu has been completely cut off due to the recent disaster as the two bridges connecting Dzongu in Phidang and Sangklang have been completely washed away.

On the other side, a temporary bamboo bridge has been constructed at Chungthang connecting it to Pegong. The bridge will enable transportation of stranded tourists and local people to the other side from Chungthang. The Army is also constructing another bridge.

According to Sikkim State Disaster Management Authority (SSDMA) death toll from flash floods has gone up to 33 including 9 Army personnel. 105 people are still missing. 2563 people have been rescued so far and around 6847 persons have taken shelter in 28 relief camps. A total of 1320 houses were severely damaged.

**EVE. LADAKH-RESULTS**

**C**ounting of votes for the Ladakh Autonomous Hill Development Council (LAHDC) Kargil polls is underway. At the end of the 6th phase of

counting Congress has won 7 seats, National Conference 5, BJP 2 and Independent 1. Counting of votes for the remaining 11 seats is going on at Polytechnic College Kargil. <><>

**FLIGHT CANCELLED**

Air India has cancelled its flights to and from Tel Aviv till 14th of October. In a social media post the airline said today that its flights to and from Tel Aviv will remain suspended till 14th of this month for the safety of passengers and crew.

Israel came under attack by Hamas militants yesterday and since then both sides are engaged in fighting in which scores of people have been killed.

**CBI -BENGAL MINISTER**

The Central Bureau of Investigation (CBI) raid is underway at Bengal Minister Firhad Hakim’s residence over civic body recruitment scam.

Earlier, the Enforcement Directorate (ED) officials raided the house of West Bengal Food and Supplies Minister Rathin Ghosh in connection with the alleged corruption. The Minister's house in Peary Mohan Roy Road, Chetla is currently surrounded by a dozen CRPF personnel. According to a CBI official , the raid is being conducted in connection with illegal municipal recruitment in Group C and Group D posts which is being probed as per the Court’s order. The Calcutta High Court had directed the CBI to carry out a court-monitored probe into the alleged corruption across West Bengal.

**CONGRESS:** Congress Screaning Committee today met in New Delhi and discussed on final list of candidates for Telangana Assembly elections. The party is likely to announce its first list by 15th of this month. Meanwhile, some aspiring candidates held protests at Congress War Room where the meeting is going on. They demanded tickets to those who are participated in Telangana movement. Some students from Osmania University also held dharna for allotment of tickets. On the other side, State BJP also busy at finalising their candidates. The party is

likely to release their first list on 15th or 16th of this month, according to sources.

**CHANDRABABU:** Tomorrow is set to be a crucial day for TDP Chief Chandrababu as the Supreme Court, High Court, and Vijayawada ACB Court will be hearing and giving judgements on his petitions. The judgments on his petitions in the High Court regarding anticipatory bail in the Angallu and Inner Ring Road alignment change case, as well as in the AP Fiber Grid case, will be delivered. In addition, the Supreme Court will hold a hearing on the special leave petition filed by Chandrababu in the skill development case. The Vijayawada ACB Court will also pronounce its judgment on bail and custody petitions related to the Chandrababu Skill case. Arguments on these petitions have already been completed.

------------